


గండిపేట మండల పరిధిలోని హైదర్షాకోట్, నార్సింగి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వద్ద ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు

## పండ్ల దుకాణంలో అగ్ని ప్రమాదం

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: రాఘవేంద్ర కాలనీ సుచిత్రలోని ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్నటువంటి పండ్ల దుకాణంలో మంగళవారం రాత్రి 11 గంటల తరువాత అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పండ్ల దుకాణం యజమాని సురేందర్ ఎప్పటిలాగే మంగళవారం రాత్రి కూడా తన పని పూర్తి చేసుకుని షాప్ మూసివేసి ఇంటికి వెళ్ళిపోయాడు. మధ్యరాత్రిలో షాప్‌లో ఉన్నటువంటి రెండు గ్యాస్ సిలిండర్లలో ఒకటి పేలి పండ్ల దుకాణం పూర్తిగా బూడిదయి పోయింది. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. పండ్ల దుకా ణం కాలిపోవడంతో మూడు లక్షల నష్టం వాటిల్లినట్లు యజమాని తెలిపారు.



# హైదరాబాద్ వార్త

# ఖానా కల్తీ మయం

## పాలప్యాకెట్ నుంచి అల్లం పేస్ట్ వరకు అన్నింట్లో నకిలీలు

**హోటళ్లు, పాస్ట్‌ఫుడ్ సెంటర్లలో నాసిరకం నూనెలు**

**మరిగించిన నూనెలను మళ్ళీ మళ్ళీ వాడకం**

**అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతున్న ప్రజలు**

**చూసీచూడనట్లుగా వ్యవహారిస్తున్న అధికారులు**



✦ తాజాగా అల్లంవెల్లుల్లి పేస్ట్‌ను కల్తీచేసి తయారు చేస్తున్న ముఠాను బేగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 625కిలోల నాసిరకం వెల్లుల్లి, 100కిలోల అల్లం, కెమికల్స్ సీజ్ చేశారు. రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి కేంద్రంగా ఈకల్తీ దందా కనొసాగిస్తున్నట్లు గుర్తించారు.

✦ ఇటీవల సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలోని ఓహోటల్‌పై అధికారులు తనిఖీ చేయగా నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయించడం, పరిశుభ్రంగా ఉన్న వంటగదులను గుర్తించారు. అక్కడ్ ఫుడ్‌ను పరిశీలించి హోటల్‌పై కేసు నమోదు చేశారు.

✦ అల్లాపూర్ పరిధిలోని పద్మావతి నగర్‌లో రేషన్ గోధుమలను పిండిగా మార్చి విక్రయించడాన్ని గుర్తించడంతోపాటు కల్తీనూనెలలను తయారు చేసినట్లు గుర్తించారు. అలాగే అల్వాల్‌లోని ఓహటల్‌లో వయోనైజ్‌ను షవర్మఅనే మాంసాహారం వంటకంతో కలిసి తీసుకోగా అక్కడ 17మంది ఆసుపత్రి పాలుకాగా ఆహోటల్‌పై కేసు నమోదు చేశారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: నగరంలో కల్తీ ఆహారం కారణంగా ఆస్పత్రులకు వెళ్లేవారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుంది. జిహెచ్‌ఎంసితోపాటు ఏప్రభుత్వ విభాగం దీనిపై శ్రద్ధ చూకపోవడంతో నగరంలో కల్తీకి అడ్డు కట్ట పడటం లేదు. అన్నిరంగాల్లో ముందంజలో నిలుస్తున్న హైదరాబబాద్ నగరం కల్తీలో కూడా నెంబర్‌వన్‌గా మారనుందా అనే అనుమా నాలు తలెత్తున్నాయి. ముఖ్యంగా ప్రజా ఆరోగ్యంతో ముడిపడి ఉన్న నిత్యావసర వస్తులవును సైతం కృత్రిమంగా తయారు చేసి విక్రిసిస్తున్నారు. హైడ్రోజన్ ఫెరాక్సైడ్ వంటి కెమికల్స్‌ను కలిపి తయారు చేస్తున్నారు. అల్లం, కారం, పసుపు, జిలకర్ర, సాజిర, బాదం, లవంగాలు, ఇలాచీలు, గసగసాలు, మిర్యాలు ..ఇలా ఒకటేంటి ఇంటిలోని వంట గదిలో ఉండే ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించే వన్నీ నకిలీవి తయారు చేస్తున్నారు. కారంలో కృతిమ రంగు, ఇటుకపొడి, రంపం పొట్టు, సపోట విత్తనాలు, బట్టల సోడాతో చెక్కెర, కుళ్ళిన అరటిపండ్ల గుజ్జు, అలుగడ్డలు వేసి అల్లం పేస్ట్ వంటివి కలుపుతు న్నారు. అలాగే వంటల్లో వాడే నూనెల్లో చనిపోయిన పందులు, పశువులు, ఇతర జంతువుల కళేబరాల నుంచి నూనెలను తయారు చేస్తున్నారు. అలాగే చిన్నపిల్లలు తాగే పాలు సైతం కృత్రిమంగా తయారు చేస్తున్నారు. యూరియా, సర్ఫ్ తదితర మిస్రమాలను కొద్దిశాతం పాలలో కలిపి విక్రయిస్తున్నారు. ఇలా నగర శివారు ప్రాంతాలను అడ్డాలుగా చేసుకుని కల్తీ సరుకులను యథేచ్ఛగా తయారు చేసి మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. ముఖ్యంగా పాత బస్తీ, కాటేదాన్, శంషాబాద్, జల్‌పల్లి, పటాన్ చెర్వు, బాలాపూర్, పహాడీ షరీఫ్, మీర్‌పేట్, రాజేంద్రనగర్, జీడిమెట్ల తదితర ప్రాంతల్లో గోదాములను ఏర్పాటు చేసుకుని ఈ దందాలకు పాల్పడుతున్నారు.

దాదాపు అన్ని హోటళ్లలో మోతాదుకు మించి హానికరమైన ఫుడ్‌కలర్స్, టేస్టింగ్ సాల్ట్, సోయా సాస్‌లను వినియోగిస్తున్నారు. దీంతో కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల రక్తనాళాలు గట్టిపడటం, అల్జీమర్స్, కాలేయ,గుండె సంబంధిత వ్యాధులు, హైపర్ టెన్షన్, కొవ్వుపెరగడం, స్థూలకాయం, ఉదరకోశ, అన్నవాహిక క్యాన్సర్ల బారిన పడే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.



### మరిగించిన నూనెతోనూ ముప్పే

నగరంలో ఏవీధిలో చూసినా హోటళ్ల, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్,టిఫిన్ సెంటర్లకు కొదవలేదు. తీరిక లేని సమయాల్లో వారాంతాల్లో చాలామంది ఆహార ప్రియులు వీటిని లొట్టలేసుకుని మరీ తింటున్నారు. వంటనూనెలను నాలుగైదు సార్లు వాడటం, శుభ్రత పాటించకపోవడం, నకిలీ నూనెలు వాడటం వంటివి చేస్తున్నారు. దీంతో అక్కడ తిన్న వినియోగదారులు ఆసుపత్రుల పాలవుతున్నారు. నూనెను ఎక్కువసార్లు మరిగించడం వల్ల అందులోని టోటల్ కాంపౌండ్స్ (టిపిసి)ఫ్రీరాడికల్స్ గా మారుతాయని వైద్యులు తెలుపుతున్నారు. సాధారణంగా వంటనూనెలో పోలార్ కాపౌండ్స్ 25శాతానికి మించేతే దాన్ని మార్చాలని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండరన్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలు చెబుతున్నాయన్నారు.

## జిహెచ్‌ఎంసిలో వాణిజ్య ప్రకటనల స్కామ్!

**బస్ షెల్టర్లు, మెట్రో పిల్లర్లపై అక్రమ ప్రకటనలు**

**కోట్ల రూపాయలు బల్దియా ఆదాయానికి గండి**

**ఇటీవల ప్రకటనల విభాగంలోని అధికారి బదిలీ**

**అదేరోజు పలు బస్‌షెల్టర్లు, హోర్డింగ్‌లు తొలగింపు**

**దీనిపై ఏసిబి విచారణ చేయాలని కార్పొరేటర్లు డిమాండ్**




హైదరాబాద్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రకటనల విభాగంలో భారీ అవినీతి బయటపడింది. ఆవి భాభాగంలో పనిచేస్తున్న కొందరు అధికారులు యాడ్ ఏజెన్సీలతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడినట్లు తేలింది. బస్‌షెల్టర్లు, మెట్రో పిల్లర్లు ప్రకటనలకు అక్రమంగా అనుమతి ఇస్తూ గత ఐదేళ్లుగా సుమారు వెయ్యికోట్ల రూపాయలకు దండుకున్నట్లు సమాచారం. ఇటీవల పాలకమండలి సమావేశంలో ఈ అంశంపై నగర బిజెపి కార్పొరేటర్లు మండిపడగా మేయర్ హౌస్ కమిటీ వేస్తున్నట్లు ప్రకటించారు. ప్రయాణికుల సౌకర్యార్థం 1500లకుపైగా బస్‌షెల్టర్లను నిర్మించారు. వాటిలో ఎక్కువ బస్ షెల్టర్లు బస్సులు తిరగని మార్గాల్లోనే కనిపిస్తుంటాయి. ప్రయాణికుల అవసరం కంటే వాటి ద్వారా వచ్చే ఆదాయంపైనే అధికారులు దృష్టిపెట్టారు. బస్‌షెల్టర్లు నిర్వాహణ, ప్రకటనలకు టెండర్ల ద్వారా ఏజెన్సీలకు అప్పజెప్పారు. ఐతే టెండర్‌లో ఎన్ని ప్రైవేట్ సంస్థలు పోటీపడినా రెండు సంస్థలకు మాత్రమే టెండర్ల దక్కుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో బస్ షెల్టర్‌పై ప్రకటనలకు 40వేలనుంచి 50వేల వరకు ఏజెన్సీలు వసూలు చేస్తున్నాయి. ఐతే టెండర్ల ద్వారా దక్కించుకున్న బస్‌షెల్టర్ల కంటే అదనంగా బస్‌షెలర్టను అక్రమ అనుమతులతో ప్రకటనలు వేసుకునేందుకు అనుమతిచ్చినట్లు కార్పొరేటర్లు గుర్తించారు. వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని జిహెచ్‌ఎంసికి చెల్లించకుండా ఏజెన్సీలు, అధికారులు పంచుకుంటున్నట్లు ఆరోపిస్తున్నారు. ఇటీవల ప్రకటనల విభాగంలోని అధికారులను బదలీ చేయడం అర్ధరాత్రి అక్రమ బస్‌షెల్టర్లు తొలగించడంపై కార్పొరేటర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఈ వ్యవహారంపై ఎసిబితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అనుమతించని అధికారులు.. హాజరైన 82 732 మంది విద్యార్థులు**

**3182 మంది పరీక్షలకు దూరం : పలుసెంటర్లలో తనిఖీ చేసిన కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి**



పరీక్షాకేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**నాలుగు నిమిషాలు ఆలస్యం.. విద్యార్థుల నోఎంట్రీ**

హైదరాబాద్‌లోని కత్బుల్లాపూర్ గాంధీనగర్‌లోని కేమ్‌బ్రిడ్జి కళాశాల విద్యార్లో ఇద్దరు విద్యార్థులు నాలుగు నిమిషాలు ఆలస్యంగా వచ్చారు. దీంతో ప రీక్షా కేంద్రాల లోపలికి వాళ్లను యాజమాన్యం అనుమతించలేదు. ఎంత బతిమిలాడినా లోపలి కి పంపించకపోవడంతో విద్యార్థులు బోరున విలపించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: జిల్లాలో ఇంటర్ మొదటిసంసవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు జరిగాయి. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ఉదయం 8గంటలకే చేరుకుని సకాలంలో పరీక్షలకు హాజరైనట్లు అధికారులు చెప్పారు. అధికారులు బస్సులు సకాలంలో నడపడంతో విద్యార్థులు ఇబ్బందులు లేకుండా పరీక్ష హాల్‌కు చేరుకున్నారు. ప్రతి కేంద్రంలో విద్యార్థులకు పరీక్ష రాసుకోవడానికి టేబుళ్ల ఏర్పాటు ,త్రాగునీటిని సౌకర్యం వంటి మౌళికసదుపాయాలను అందుబాటులో ఉంచారు. హైదరాదాద్ జిల్లాలో 85,914 మంది మొదటి సంవత్సరం విద్యార్థులకు గానూ 82,732మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరయ్యారు. జిల్లాలోని 16మండలాల పరిధిలో 242 పరీక్ష సెంటర్లు ఏర్పాటు చేశారు. అలాగే ఎక్కడా మాల్ ప్రాక్టీస్ కేసులు పట్టుబడలేదని, పరీక్షా కేంద్రాలవద్ద హెచ్‌సిపి 03,డిఈసి 06, సా ్వడ్ 29,డిఐఈఓ 04 మంది అధికారులు తనిఖీలు చేసినట్లు వెల్లడించారు. అలాగే పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు మాస్కులు, తాగునీటి కోసం సొంతంగా వాటర్ బాటిళ్లు తీసుకోవచ్చని తెలిపారు.అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇబ్బందులు పడకుండా రద్దీగా ఉండే ఎల్బీనగర్,ఉప్పల్,సికింద్రాబాద్, కూకట్‌పల్లి,కెపిహెచ్‌బి కాలనీ ట్రాఫిక్‌లో చిక్కుకున్న విద్యార్థులకు విద్యార్థి సంఘాల నాయకులు సాయం చేశారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లీయర్‌చేయడంతో విద్యార్థులకు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడంలో సహాయపడ్డారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ట్రాఫిక్ పోలీసులు సైతం వారిని అభినందించారు.

**పరీక్షలు సజావుగా నిర్వహించాలి: కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి అధికారులకు సూచించారు. బుధవవారం మొదటి సంవత్సర పరీక్షల్లో భాగంగా సైఫాబాద్ సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న సహారా కాంప్లెక్స్‌లోని ఫిఫ్టీ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును గమనించారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్‌పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని, విద్యార్థులు కాపియింగ్‌కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వివరించాలని ఆదేశించారు.

## బిజెపి విజయ్ సంకల్ప యాత్ర



విజయ్ సంకల్ప యాత్రలో పాల్గొన్న ఎంపి డాక్టర్ లక్ష్మణ్

చార్మినార్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర,యాకుత్‌పుర అసెంబ్లీ నియోజక వర్గాల పరిధులలోని శాలిబండ చౌరస్తా,అలియా బాద్, షంషేర్‌గంజ్, రాజన్నబావి,ఛత్రినాక,గౌలిపుర ప్రాంతా లలో బుధవారం విజయ్ సంకల్ప యాత్ర జరిగింది.విజయ్ సంకల్ప యాత్రలో పాల్గొన్న ఎంపి డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ పాతబస్తీలో ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీపై వ్యతిరేకత వ్యక్తమవుతున్నదని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు పేరుతో గారడీ చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను మభ్య పెడుతున్నదని తెలిపారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్య మవుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు అలె.జితేందర్,రూప్‌రాజ్, కార్పొరేటర్ భాగ్యలక్ష్మీ,భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సురేందర్ రెడ్డి,బహదూర్‌పుర బిజెపి కంటెస్ట్ ఎమ్మెల్యే నరేష్,కన్వీనర్ ప్రశాంత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జాతీయ సైన్సు దినోత్సవ అవగాహన సదస్సు



కార్యక్రమంలో పాల్గొన్న ఛత్రినాక ఎసిపి ఛంద్రశేఖర్,డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ తదితరులు

చార్మినార్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయికి ఇనుమడింపజేసిన వ్యక్తులలో సర్ సి.వి.రామన్ అగ్రగన్యుడని ఛత్రినాక ఎసిపి సి.హెచ్.చంద్రశేఖర్ అన్నారు.తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో పాతబస్తీ గౌలిపురలోని జ్ఞాన భారతి మోడల్ హైస్కూల్‌లో బుధవారం జరిగిన కార్యమ్రానికి ఆయన ముఖ్యయ అతిధిగా విచ్చేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా పైన్సు అధికారి సి.ధర్మేంద్ర రావు,ప్రముఖ విద్యావేత్త,జ్ఞాన భారతి మోడల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వి.ప్రభాకర్ రావు, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. రాజ్‌నారాయణ్ ముదిరాజ్, విద్యావేత్త జక్కుల విజుత, సైన్సు ఉపాధ్యాయురాలు కె.ప్రసన్న,సిహెచ్ శ్రీలత, పాతబస్తీ టిసిసి అధ్యక్షులు ఎస్ఆర్‌కె శర్మ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యాంరావు ముదిరాజ్ పాల్గొన్నారు.

## హెచ్‌ఎంటి అటవీప్రాంతంలో బీహార్ రాష్ట్ర కార్మికుడి దారుణహత్య

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : జీడిమెట్ల పరిధిలోని హెచ్‌ఎంటి ఖాళీ ప్రదేశంలో ఓ గుర్తుతెలియని కార్మికుడు దారుణహత్యకు గురయిన సంఘటన తీవ్ర ఆందోళన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం బిహార్ రాష్ట్రానికి చెందిన రమేష్‌రామ్(45) జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రామిరెడ్డినగర్‌లో నివాసముంటూ కుటుంబాన్ని పోశించుకుంటూ ఓ ప్రైవేట్ కెమికల్ కంపెనీలో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. గుర్తుతెలియని వ్యక్తులు రమేశ్‌రామ్‌ను మధ్యం సీసాలతో అతిదారుణంగా పొడిచి, తలపై సీసాలతో బాది హత్యచేశారు. బుధవారం ఉదయం ఆటుగా వెళుతున్న స్థానికులు వ్యక్తిహత్యకు గురైనట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని ఆసుపత్రికి తరలించగా రమేశ్‌రామ్ అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. రమేశ్‌రామ్ బట్టలు వెతకగా అతనిజేబులో దొరికిన ఆధార్‌కార్డు ఆధారంగా రమేశ్‌రామ్‌గా గుర్తించారు. కుటుంబ సభ్యుల వివరాలు, హత్యకు దారితీసిన కారణాలపై పోలీసులు విచారణ ప్రారంభించగా రమేశ్‌రామ్ అతని స్నేహితులు బిపిన్, ప్రమోద్‌లతో కలిసి మధ్యం సేవించేందుకు వెళ్లినట్లు తెలిసిందని రమేశ్‌రామ్ బార్య బారతీదేవి తెలిపింది.

## నాలాల అభివృద్ధి పనుల్ని వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి జోన్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:: వర్షాకాలం వచ్చేలోపు నాలాల అభివృద్ధి పనుల్ని పూర్తిచేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెవిన్యూ, వాటర్‌వర్క్స్, జిహెచ్‌ఎంసి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైసమ్మ, కాముని చెరువుల నుండి వెళ్ళే నాలాల్లో పూడికతీతతోపాటు వర్షా కాలంలో వచ్చే వరదనీరు సాఫీగా పోయేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని, ఈ విషయంలో ఇప్పటి నుంచే అధికా రులు ఓ ప్రణాళికాబద్ధంగా వ్యవహారించాలని ఎమ్మెల్యే కోరారు. అదే విదంగా అల్లాపూర్, రాజీవ్‌గాంధీ నగర్, సప్దార్‌నగర్ నాలాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే వేసవి కాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా జలమండలి అధికారులు ఇప్పటినుంచే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాక్రమంలోఎంఆర్ఓ స్వామితోపాటు డీఇ ఆనంద్, కార్పోరేటర్ సభీయాగౌసుద్దీన్‌లతోపాటు ఎఇ లక్ష్మీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టివో ఆఫీస్‌ను తనిఖీ చేసిన రంగారెడ్డి డిటిసి



తనిఖీ చేస్తున్న చంద్రశేఖర్‌గౌడ్

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : మేడ్చల్ రవాణా శాఖ కార్యాలయాన్ని బుధవారం రంగారెడ్డి డిటిసి మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ తనిఖి చేశారు. కార్యాలయంలో వాహనదారులకి సేవల గురించి తెలుసుకున్నారు. లైసెన్స్ జారీ, వాహన రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ జారీలను తనిఖీ చేశారు. వాహనదారుల సందేహాలను నివృత్తి చేయడానికి హెల్ప్ డెస్కులను పటిష్టం చేయాలని సూచించారు. త్రైమాసిక పన్నులు చెల్లించని వాహన యజమానులకు నోటీసులు జారీ చేయాలని కోరారు. వాహన తనిఖీ అధికారులు ప్రతినెల 5వ తేదీలోగా చెక్ రిపోర్ట్ నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఓవర్ లోడ్‌లను అరికట్టడానికి ప్రత్యేక తనిఖీలు చేయాల్సిందిగా ఎంవిఐలను ఆదేశించారు. తనిఖి సందర్భంగా మేడ్చల్ డిటివో రఘునందన్‌గౌడ్, ఎంవిఐలు ప్రతాప్‌రాజా, బాబు, శిల్ప, ఏఎంవిఐ త్రివేణిబాయి, ఏఓలు రామకృష్ణ, ఇఫ్తేకార్ ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి: ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్


నాచారం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: డా.బీఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలని ఐపీఎస్, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. నాయకులు ఏముల హరిబాబు, ఎరువుల నాగరాజు, కొమ్మగాళ్ల నవీన్ కుమార్, గుంగురు అశోక్ ఆద్వర్యంలో నాచారం వైజయంతిలో ఆర్ఎస్‌ప్రవీణ్ ఐపీఎస్ షోకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విచ్చేసి ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్ఎస్‌ను శాలువా కప్పి అభినందించారు.

## వ్యభిచార నిర్వహిస్తున్న మహిళ అరెస్ట్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః మారేడ్‌పల్లిలో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న గృహంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. మారేడ్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాడేపల్లి గూడెంకు చెందిన ఎస్. కుమారి మారేడ్‌పల్లి ఇంద్రపూరి రైల్వే కాలనీలో ఓ అపార్ట్‌మెంట్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్నారు. పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించగా ఓ విటుడు షేక్ జుబేర్, ఓ మహిళ పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకుని మారేడ్‌పల్లి పోలీసులకు అప్పగించారు. నిర్వాహకురాలు, విటుడిపై పిటా కేసు నమోదు చేశారు.

## భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ అక్రమాలపై విచారణ జరపండి

**కోఆపరేటివ్ డైరెక్టర్‌కు సొసైటీ సభ్యుల ఫిర్యాదు**



డైరెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న సభ్యులు

హైదరాబాద్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: భాగ్యనగర్ టిఎన్జీవోస్ మ్యుచువల్లి ఎయిడెడ్‌కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని సొసైటీలోని పలువురు సభ్యులు కోఆపరేటివ్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం హైదరాబాద్ గృహకల్ప కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో ఐఅండ్‌పిఆర్ శాఖకు చెందిన పాండురంగారావు, వ్యవసాయ శాఖ నరసింగరావు, ఐపిఎం ఉద్యోగులు టి. వెంకటేశ్వరరావు, ఏవిఎల్ ప్రసాదరావు, మహేష్‌కుమార్, సిఐడి విభాగం ధన్రాజ్, ఆర్ లూక్, శిశు సంక్షేశాఖ సి.శ్రీనివాస్, సాంస్కృతిక శాఖ హేమలత, కోఆపరేటివ్ నాగార్జున ల్యాండ్ రికార్డులు వెంకటేశ్వర్‌రావు తదితర సభ్యులు డైరెక్టర్‌ను కలిసి సొసైటీ అక్రమాల సమాచారాన్ని డైరెక్టర్‌కు అందజేశారు. 30ఏళ్లుగా అనేక సమస్యల కారణంగా సభ్యులకు న్యాయం జరగలేదని, చాలామంది సభ్యులు ఉద్యోగ విరమణ చేశారని తెలిపారు. ప్రభుత్వం 2008వ సంవత్సరంలో లబ్దిదారుల జాబితాను ఆమోదించి విడుదల చేసినప్పటికీ సొసైటీ పేరును రూల్స్‌కు వ్యతిరేకంగా మార్చి అర్హతలేని పంచాయితీ సెక్రటరీలు, మార్కెట్ యార్డుల్లో పనిచేసే ఉద్యోగులు జిల్లాలలోని ఉద్యోగుల నుంచి ఎలాంటి రసీదులు ఇవ్వకుండా కోట్లాది రూపాయలు వసూలు చేసి కొత్తగా మెంబర్‌షిప్‌లు ఇచ్చారని తెలిపారు. సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, సెక్రటరీ మల్లారెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్ మానేజింగ్ కమిటీ సభ్యులు కుమ్మక్కై భారీ మొత్తంలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ల్యాండ్ ప్రభుత్వం ఆధీనంలో ఉన్నప్పటకీ అబద్ధం ప్రచారం చేస్తూ, మభ్యపెట్టి డబ్బులు వసూలు చేశారని వివరించారు.

# బాల్యవిద్య ఉత్సాహభరితంగా ఉండాలి


సఫారీ కిడ్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

**ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి**

గచ్చిబౌలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : బాల్యవిద్య ఉత్సాహభరితంగా ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. నగరంలోని గచ్చిబౌలి ఐటి కారిడార్ నానక్‌రాంగూడలో సఫారీ కిడ్స్ ప్రీ స్కూల్‌ను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్యవిద్య విద్యార్థుల భవిష్యత్ జీవితానికి పునాది అన్నారు. సఫారీ కిడ్ ఇండియా చైర్మన్ జితేంద్ర కర్సన్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేస్తున్న కొత్త కేంద్రం తమ ప్రయాణానికి నాంది పలుకుతుందని, నగరంలో ఉన్న అద్భుత అవకాశాల మీద ఆశాజనకంగా ఉన్నామన్నారు. భారతదేశంలో అత్యధిక సంఖ్యలో ఐటి ఉద్యోగులు ఉన్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని, దీన్ని దృష్టిలో ఉంచుకొని టెక్‌పార్కులో డేకేర్‌ను ప్రారంభించాలని నిర్ణయించి నట్లు తెలిపారు. తమ విద్యా విధానం చిన్నారుల భవిష్యత్ మీద దృష్టి కేంద్రీకరిస్తుందని, చిన్నారుల బాల్య విద్యను ఉత్సాహభరితంగా అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫ్రాంచైజీ భాగస్వామి సాహితీరెడ్డితో పాటు పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొంపల్లి మున్సిపాలిటీ పురపాలక 2024-25 బడ్జెట్ సమావేశం


సమావేశంలో పాల్గొన్న అధికారులు

కొంపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం పురపాలక చైర్‌పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ అధ్యక్షతన 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2314.32 లక్షల అంచనా ఆదాయంతో, రూ.2076.86 లక్షల అంచనా వ్యయంతో, రూ.237,46లక్షల మిగులుతో బడ్జెట్‌ను చైర్‌పర్సన్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ సమావేశంలో 2024-25 యొక్క బడ్జెట్‌ను, 2023-24 యొక్క సవరణ బడ్జెట్‌ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించింది. బడ్జెట్ సమావేశం అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ కొంపల్లి మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. కొంపల్లి మున్సిపల్ ప్రాంతాన్ని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద, కౌన్సిల్ సభ్యుల సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కె.శ్రీహరి, వైస్‌చైర్‌పర్సన్ రాత్లవత్ గంగయ్య నాయక్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పి.ప్రవీణ్‌కుమార్, జూనియర్ అకౌంటెంట్ ఎల్.ప్రణతి, జూనియర్ అసిస్టెంట్ డి.రంజిత్‌కుమార్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు


విద్యార్థులు చేసిన నమూనాలను తిలకిస్తున్న సందర్శకులు

జీడిమెట్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నందు బుధవారం జాతీయ సైన్స్ దేను పురస్కరించుకుని టివిఆర్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీ కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో వారి ఆదేశాల మేరకు ఘనంగా సైన్స్ డే వేడుకలను నిర్వహించారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అపురూప, సత్యవాణి విద్యానికేతన్ ఎస్ఆర్ నాయక్ నగర్, బచ్పన్ ఒలంపియాడ్ స్కూల్ చింతల్, బచ్పన్ ప్లే స్కూల్ సూరారం, టివిఆర్ గీతాంజలి హై స్కూల్ పద్మానగర్ ఫేస్ 2లో సైన్స్‌డే నిర్వహించారు. రామన్ ఎఫెక్ట్ కనుగొనబడిన రోజు కనుక ఈరోజును నేషనల్ సైన్స్‌డేగా జరుపుకుంటారు. ఈ సైన్స్‌డేలో 6వ తరగతి విద్యార్థుల నుండి 9వ తరగతి విద్యార్థులు వివిధ రకాల నమూనాలను తయారు చేసి సందర్శకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దిన జ్ఞాపక బృందాన్ని ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి.కోటిరెడ్డి అకాడమిక్ డైరెక్టర్ డా.సూరా రవిచంద్రారెడ్డి, దీప్తిరెడ్డిలు అభినందించారు.

# బిపిఎస్ ఒలింపియాడ్‌లో అంతరిక్ష పరిశోధలపై అవగాహన

**జాతీయ సైన్స్‌దినోత్సవ సందర్భంగా చిన్నారులచే ప్రయోగాల ప్రదర్శన**


చింతల్ వెంకటేశ్వనగర్‌లోని బి.పి.ఎస్ ఒలింపియాడ్ స్కూల్‌లో అంతరిక్ష పరిశోదనలపై అవగాహణ కల్పిస్తున్న విద్యార్థులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ఏడు ప్రయోగిస్తున్న చంద్రయాన్-3.ఆదిత్యా ఎల్1, వర్షపునీటి నిలువలపై ప్రయోగాలు,ప్రసరణ వ్యవస్థ, సమాచార వ్యవస్థలో రూపుద్దికుంటన్న సమూల మార్పులకు ఆధ్యుడైనసర్ చంద్రశేఖర్ వెంకటరామన్ ఆధ్యుడని బచ్‌పన్ స్కూల్స్ చైర్మెన్ టి.వి.ఆర్. కోటిరెడ్డి అన్నారు. జాతీయ సైన్స్‌దినోత్స వాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో సర్‌సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చిన్నారులు ప్రదర్శించిన పరిశోదనాత్మక నమూనాలకు మూల పురుషుడు సర్.సి.వి.రామన్ అని కొనియాడారు. ఈసదర్భంగా ఒకటవ తరగతి నుండి ఏడవతరగతి విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాద్యాయులు పాల్గొని విద్యార్థులను అబినందించారు.

# ఘనంగా టైలర్స్‌డే వేడుకలు


టైలర్స్‌డే సందర్భంగా వెంగళరావునగర్‌లో వేడుకల్లో పాల్గొన్న కన్‌జ్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫారం జాతీయ కార్యదర్శి పి.వి.రవిశేఖర్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : టైలర్స్‌డే సందర్భంగా వెంగళరావునగర్ లో బాలాజి వాస్తు శిల్పి వెన్ను అశోక్ కుమార్ శ్రీ బాలాజీ టైలర్ షాపు వద్ద బుధవారం టైలర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కన్‌జ్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫారం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి పాల్గొని తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను 80ఇంచులలో షర్టుమీద స్టిచ్ చేసి షర్టు బటన్స్ తెలంగాణ మంత్రుల ఫోటోలతో తల సిఎం రేవంత్‌రెడ్డితో తయారు చేసిన ప్రదర్శనలను ప్రారంభించారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న 6గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈసందర్భంగా దీనిని రూపొందించిన వెన్ను అశోక్‌కుమార్‌ను పి.వి రవిశేఖర్ రెడ్డి అభినందించారు.

# ముఖ్యమంత్రి చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం



అడ్డగుట్ట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః తెలంగాణ రాష్ట్రంలో రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్‌ల వరకు విద్యుత్ ఉచిత పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా అడ్డగుట్ట సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్. యాదగిరి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కల చిత్రపటాలకు అడ్డగుట్టలో పాలాభిషేకం జరిపారు. ఈ సందర్భంగా యదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అన్ని పథకాలను ఖచ్చితంగా అములు జరుపుతుందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎల్లమ్మ, సునీత, లలిత, లక్ష్మీ, కమల, అరుణ, అర్జున్, ఇ. యాదగిరి, పి. యాదగిరి, సాలమ్మ, రాణి, చిలకమ్మలు పాల్గొన్నారు.


విజయగణపతి దేవాలయానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

# విజయం చేకూర్చే దైవం విజయ గణపతి : ఎమ్మెల్యే కెపి వివేకానంద

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : 132 జీడిమెట్ల డివిజన్ న్యూ వివేకానందనగర్‌లో నూతనంగా నిరి ్మంచిన విజయగణపతి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడిని పూజించడం ద్వారా చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరడమే కాకుండా మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్‌గౌడ్, ఎల్లాగౌడ్, సందీప్, శ్రీనివాస్, దేవాలయ ట్రస్టీ దాస్‌గౌడ్, ట్రెజరర్ బిఆర్ విశాల్, బుచ్చిరెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, సత్తయ్యగౌడ్, అనిల్ కుమార్, రమణారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ప్రతీ విద్యార్థికీ అవగావాన ఎంతో అవసరం

**డబ్ల్యూహెచ్‌ఓ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. సబినే కపాసి**


కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు

నిజాంపేట్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : ప్రతీ విద్యార్థికి చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల అవగాహన ఎంతో అవసరం అని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.సబినే కపాసి అన్నారు. రాష్ట్రీయ బాలల స్వస్థత, ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా బాచుపల్లిలోని వికాస్ ది కాన్సెప్ట్ స్కూల్‌లో మంగళవారం ఆరోగ్య పరిరక్షణ పట్ల పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం క్యాడ్ కేర్ యూకే గెట్ సెట్ హెల్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డబ్ల్యూహెచ్ఓ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.సబినే కపాసి మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో కూడా విద్యార్థుల ఆరోగ్య రక్షణ, అవగాహన కార్యక్రమాలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌జె వైద్యులు డా.ఉషారాణి, డా.చిరంజీవి, వికాస్ స్కూల్ డైరెక్టర్ రాహుల్, సీఈఓ సంజీవ్, ప్రధాన ఉపాధ్యాయుడు దుర్గా కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కమ్మలకు 2ఎంపీ సీట్లు ఇవ్వండి

**కాంగ్రెస్ అధిష్టానానికి కమ్మ రాజకీయ ఐక్యవేదిక విజ్ఞప్తి**


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న అధ్యక్షులు గోపాలం విద్యాసాగర్

హైదరాబాద్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: కష్టకాలంలో సైతం పార్టీ వెంట ఉన్న కమ్మ సామాజిక వర్గానికి తెలంగాణలో 2ఎంపి సీట్లు కేటాయించాలని కమ్మ రాజకీయ ఐక్యవేదిక కాంగ్రెస్ అధిష్టానాన్ని విజ్ఞప్తి చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేఇన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గోపాలం విద్యాసాగర్ మాట్లాడుతూ ఖమ్మం, మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానాలల్లో అత్యధిక జనాభా కలిగి ఉన్న తమ సామాజిక వర్గంలో పార్టీ కోసం అహర్నిషలు శ్రమించిన నాయకులు గుర్తించి సీట్లు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర కలిగిన కుటుంబానికి చెందిన కుసుమ కుమార్‌కు ఖమ్మం నుంచి, మల్కాజ్‌గిరి నుంచి అన్నె సత్యనారాయణల పేర్లు పరిశీలించా లని కోరారు. ఈసమావేశంలో జనరల్ సెక్రటరీ మంచికలపూడి భానుప్రసాద్, జాయింట్ సెక్రటరీ కొత్తపల్లి శ్రీనివాస్, ట్రెజరర్ బత్తిన శ్రీనివాసరావు, పాలేటి ఉపేంద, రాజకుమూర్, శౌరి రాజు, శ్రీనివాస్‌రావు, సూర్యదేవర లత, శ్రీనివాస్, నాగ సురేష్ పాల్గొన్నారు.

# జాతీయ వైజ్ఞానిక దినోత్సవం


మధురానగర్‌లో శ్రీనిధి హైస్కూల్‌లో సివిరామన్ జాతీయ వైజ్ఞానిక దినోత్సవంలో పాల్గొన్న డైరెక్టర్ కొల్లి లక్ష్మణ

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ శ్రీనిధి హైస్కూల్‌లో సివిరామన్ జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో ముఖ్య అతిధులు గా సైన్స్ సొసైటీ సెక్రటరీ కెవిరావు, కె.రత్నంలు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులను తిలకించారు. వారి మేధాశక్తితో ప్రదర్శించిన పలు అంశాలు ఎంతగానో ఆలోచింపచేశాయి. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సుకు మార్, గీత, విమల, రాజేశ్వరి, కోఆర్డినేటర్ సాయిరాం, ఇన్‌చార్జ్ పూర్ణిమ, అనితా రావత్, ఉపాధ్యాయురాలు సుమ, రాధిక, హైమ, భవాని, కల్పన, స్వర్ణ, కృష్ణవేణి, విజయ్, శ్రీనువాస్, రఘు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముగిసిన మార్కండేయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః సికింద్రాబాద్ అడ్డగుట్టలో శ్రీ మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు బుదవారం ముగిశాయి. ఈనెల 24 నుంచి 28వరకు వెడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. 1008 శివలింగాలతో భక్తులచే అభిషేకం, కళ్యాణం లాంటి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యాక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సంతోష్, కార్యాదర్శి రామకృష్ణ, కోశాధికారి రాజేశం, అడ్డగుట్ట పద్మశాలి సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, శ్రీరాములు, తుమ్మల శంకర్, మనోహర్, సత్యనారాయణ, తిరుపతి, బొమ్మ నరేందర్ పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ పార్టీ నాయకుడి పార్థివ దేహానికి ఎమ్మెల్యే నివాళులు


అనిల్ కుమార్ పార్థీవదేహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే తలసాని

సంజీవరెడ్డి నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : సీనియర్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, బిజెఆర్ నగర్ 2 ప్రెసిడెంట్ అనిల్ కుమార్ కుటుంబీకులను మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం పరామర్శించారు. అనిల్ కుమార్ మంగళవారం బ్రెన్ స్ట్రోక్‌తో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అమీర్‌పేటలోని వారి నివాసానికి వెళ్ళి అనిల్ కుమార్ పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర ్భంగా అనిల్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, సంతోష్, మణి కుమార్, కట్ట బలరాం, కూతురు నరసింహా, శివ, బాస లక్ష్మీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలేరు శంకుస్థాపన



హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : అంబర్‌పేట డివిజన్ బాపు నగర్‌లో 26 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా వేయనున్న సిసి రోడ్డు పనులకు అంబర్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు బాపునగర్‌లో పాద యాత్ర నిర్వహించి స్థానికంగా వున్న సమస్యలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. అనంతరవ సమస్యలను అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. అలాగే సిసి రోడ్డు పనులను ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరగా పూర్తిచేయాలని, పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, ఎస్ఎఫ్ఎ ఉమేష్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్దార్థముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల సమస్యలపై సమన్వయ కృషి: చింతల మహేశ్ కుమార్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి సమన్వయంగా కృషిచేస్తానని తెలంగాణరికగ్నైజ్డ్ స్కూల్స్‌మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టెస్మా) కుత్బుల్లాపూర్ అధ్యక్షులు చింతల మహేష్ కుమార్ అన్నారు. అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా ఆయన నూతన కార్యవర్గంతో కలిసి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. విద్యార్థుల భవిషత్ లక్ష్యంగా అందరినీ సమన్వయపరుస్తూ ప్రభుత్వానికి త్వరలో వినతిపత్రాలను సమర్పించనున్నట్లు చింతల మహేశ్‌కుమార్ వివరించారు. అసోసియేషన్ ప్రధానకార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ సంఘం ఐకమత్యంతో పోరాడితేనే సమస్యల పరిష్కారం త్వరితగతిన సాధ్యమన్నారు. కోశాధికారి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సంఘంలోని అందరి సలహాలు, సూచనల మేరకు భవిషత్ కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన, ఆచరణ వుంటుందని వివరించారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని వివిధ ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యాలు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు.

**కుత్బుల్లాపూర్‌లో బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన**

# మెడికల్ కాలేజీని రద్దు నిర్ణయంపై పుణరాలోచించాలి

**సామాజిక కార్యకర్త రవీందర్ ముదిరాజ్**

జీడిమెట్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్‌లో గత బిఆర్ ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కాలేజీని రద్దు నిర్ణ యంపై పుణరాలోచన చేయాలని సామాజిక కార్యకర్త, పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి పదివేల తొమ్మిది వందల పంతొమ్మిది ఓట్ల మెజార్టీని ఇచ్చి పార్లమెంట్‌కు పంపినది నిజంకాదా అని ప్రశ్నించారు. సుమారు ఆరు లక్షల ఓటర్లు పది లక్షల జనాభా కలిగి 75శాతం బీద కుటుంబాలు దేశంలోని అన్ని రాష్ట్ర ప్రజలు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఈ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉపాధినిస్తుంది. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ముఖ్యమంత్రితో చర్చించి మా ప్రాంతానికి మంజూరైన మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసే విధంగా తనవంతు బాధ్యతతో కుత్బుల్లాపూర్ ప్రజలకు మేలు చేయగలరని కోరారు.

# కళాకారులను ప్రతి ఒక్కరు ఆదుకోవాలి

**ప్రముఖ పారిశ్రామికవేత్త గందె సుధాకర్**



త్యాగరాయ గానసభలో జరిగిన సభలో పారిశ్రామికవేత్త గందె సుధాకర్‌కు సత్కారం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: కళలు, సంస్కృతి రంగానికి చెందిన కళాకారులను ప్రతి ఒక్కరు ఆదరించి ప్రోత్సహిస్తే దేశం అన్ని రంగాల్లో మరింత ఉజ్వల్లంగా పరిఢవిల్లుతుందని ప్రముఖ పారిశ్రామికవేత్త, లెక్సికన్ ఫైనాన్స్ లిమిటెడ్ వ్యవస్థాపకులు గందె సుధాకర్ అన్నారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీ వాసవీ లలిత కళాసమితి ట్రస్ట్, అవోపా హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో పద్మశ్రీ ఘంటసాల 50వ వర్ధంతి సందర్భంగా 'అలనాటి ఘంటసాల అలనాటి ఆ 'పాత' మధురాలు' పేరుతో సినీ సంగీత విభావరి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నమ:శివాయ, రవిగుప్త, శ్రీ వాసవీ లలిత కళాసమితి ట్రస్ట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిజినేపల్లి చక్రపాణి, మాకం బద్రీనాథ్, కోశాధికారి పల్లెర్ల రమేష్, ట్రస్ట్ సభ్యులు సిహెచ్‌సి.సబ్బారావు, కె.చిదంబరం, డాక్టర్ మారం లక్ష్మయ్య, వి.హరినాథ్, గంధం వేణుగోపాల్, కోటా నాగేశ్వరరావు, కటకం రాజేశ్వరరావు, నీలా శ్రీధర్, అవోపా ఉపాధ్యక్షుడు బైసాని సత్యనారాయణ, ఎస్.సంపత్‌కుమార్, బచ్చు శ్రీనివాస్, ఎన్.సుబ్రహ్మణ్యం, మోహన్‌కుమార్, 'వాపస్' నాటిక డైరెక్టర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'విశ్వనాథ్ విశిష్ట నటనా పురస్కారాల ప్రదానం'

చిక్కడపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: యువకళావాహిని, తెలుగు భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, 'సాంస్కృతికబంధు' సారిపల్లి కొండలరావు సారథ్యంలో కళాతపస్వీ డాక్టర్ కె.విశ్వనాథ్ జయంతి సందర్భంగా 'విశ్వనాథ్ విశిష్ట నటనా పురస్కారాల ప్రదానం' కార్యక్రమం మార్చి 1న నిర్వహిస్తున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత, కళావాచస్పతి లంక లక్ష్మీనారాయణ వివరించారు. ఈ పురస్కారాలను ప్రముఖ సినీనటి డబ్బింగ్ జానకీ, ప్రముఖ సినీనటులు హేమసుందర్‌కు ఆ రోజు నగరంలోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యే తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ చేతులమీదుగా అందించడం జరుగుతుందని వివరించారు.

# బధిర వికలాంగులపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి

**డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్**

చిక్కడపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: రాష్ట్రంలో బధిర వికలాంగులపై అత్యాచారాలు ఎక్కువగా అత్యాచారాలు జరుగుతున్నాయని, ఈ ఘటనలకు బాధ్యులైన వారిపై చట్టపరంగా శిక్షించాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ కోకన్వీనర్‌లు వి.భారతి, కె.వెంకటేశ్ గౌడ్‌తో కలిసి మాట్లాడారు. వికలాంగులను చిన్నచూపు చూస్తున్నారని, మూగ, చెవిటి వాళ్ళను, వారి కుటుంబ సభ్యులను కూడా చులకన చేస్తున్నారని, రాష్ట్రంలోని మహబూబ్‌నగ్ జిల్లాల్లో బధిర వికలాంగుల ఆడపిల్లలపై అత్యాచారాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## గిరినగర్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : నిరుపేద కార్మికవాడలలో ఉచిత వైద్య శిభిరాలు ఎంతగానో తోడ్పడతాయని కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్ అన్నారు. బుధవారం గిరినగర్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో మల్లారెడ్డి మల్టిస్పెషాలిటీ ఆసుపత్రి సేవాట్రస్టు ఆధ్వర్యంలో పల్లె దవాఖాన దర్గా సమీపంలో నిర్వహించిన వైద్య శిభిరానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా హాజరైన వారిని వివిధవైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా చికిత్స, మందుల పంపిణీకి చర్యలు చేపట్టనున్నట్లు వైద్యులు తెలిపారు.

# మౌలాలిలో తల్లి, కొడుకుల మృతి



మృతులు విజయ, శ్రీధర్‌గౌడ్ (పాతచిత్రాలు)

మల్కాజిగిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : తల్లి, కొడుకు మరణించిన సంఘటన మల్కాజిగిరి పోలీసుస్టేషన్ పరిధిలోని మౌలాలీ ఈస్ట్ ప్రగతినగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం 07.30 గంటలకు డయల్ 100కి కాల్ చేసి ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. సమాచారం మేరకు పోలీసులు మౌలాలీలోని తూర్పు ప్రగతినగర్ సంఘటనా స్థలానికి చేరుకుని మంచంలో సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతున్న ఒక మృతదేహాన్ని గుర్తించారు. మృతుడు మేరుగు శ్రీధర్ (48) తండ్రి మెరుగు బిక్షపతి, వాటర్ ప్లాంట్ వ్యాపారం నిర్వహస్తున్నట్లుగా తెలిపారు. అదే విధంగా మరో గదిలో అతని తల్లి మృతదేహం మెరుగు విజయ (73) బెడ్‌రూమ్‌లో నేలపై పడి ఉందన్నారు. ఫ్యాన్‌కు వేలాడుతున్న కొడుకును చూసిన తల్లి షాక్‌కు గురై నేలపై పడి చనిపోయి ఉండవచ్చని సమాచారం. వీరికి కుటుంబం మధ్య కొన్ని కుటుంబ కలహాలు ఉన్నాయని చనిపోయిన శ్రీధర్ అతని భార్య మధ్య విడాకుల పిటిషన్ కోర్టులో నడుస్తోంది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా సైన్స్‌డే వేడుకలు

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ ఫెయిర్‌ను ఏర్పాటు చేయగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ డెవలప్‌మెంట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్‌గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి సైన్స్ పెయిర్‌ను ప్రారంభించారు. పాఠశాలలో సైన్స్ పెయిర్‌తో పాటు విద్యార్థులకు క్విజ్ కాంపిటేషన్, రైటింగ్ కాంపిటేషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మకల్‌సింగ్, పాఠశాల ఇంచార్జీ హెడ్మాస్టర్ ఖాజాపాషా, ఉపాధ్యాయులు శ్రీరాములు, ఎమ్.అశోక్ కుమార్, టి.అశోక్, వెంకటయ్య, వేణుగోపాల్, సుధాకర్‌రెడ్డి, వర కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఎబిసిడి వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

**మాదిగ దండోరా అధ్యక్షులు దైద శ్యాంసుందర్ మాదిగ**


ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న శ్యాంసుందర్, జానయ్య, యాదగిరి

హైదరాబాద్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: ఎబిసిడి వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ దండోరా రాష్ట్ర అధ్యక్షులు దైద శ్యాంసుందర్‌మాదిగ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మాదిగలకు క్రియాశీలక పాత్ర పోషించారని,కానీ మాదిగల జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదన్నారు. వర్గీకరణ హామీని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో నెరవేర్చాలన్నారు. కేవలం వర్గీకరణ చేస్తే సరిపోదని ,ప్రాంతాల వారీగా వర్గీకరణ చేయాలని రాష్ట్రంలో దళితులకు సంబంధించిన వందలాది ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయని వాటిని రికవరీ చేసి అప్పగించాలన్నారు. ఈసమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పాలడుగు జానయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.మేజెస్ మాదిగ, సెక్రటరీ జనరల్ దార యాదగిరి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నిమ్మలగళ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం పని చేసే పార్టీ బిజెపి మాత్రమే : పార్లమెంటు సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మణ్

**సైదాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ కుటుంబం కోసం పనిచేస్తుందని, కాంగ్రెస్ పార్టీ నెహ్రూ కుటుంబం కోసం పనిచేస్తుందని, బిజెపిపార్టీ మాత్రం దేశంకోసంన పనిచేస్తుందని పార్లమెంటు సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. బిజెపి చేపట్టిన విజయసంకల్పయాత్ర బుధవారం యాకుత్‌పుర, మలక్‌పేట నియోజకవర్గాలలోని పలు ప్రాంతాల గుండా కొనసాగింది. ఐఎస్‌సదన్ చౌరస్తాలో నిర్వహించిన బహిరంగ సభలో డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ మూడవసారి నరేంద్రమోడిని ప్రధానిని చేయాలని ప్రజల మద్దతు కోరుతూ విజయసంకల్ప యాత్రను చేపట్టడం జరిగిందన్నారు. త్రిపుల్ తలాక్‌ను రద్దుచేసి ముస్లిం మహిళలకు మోది అన్నగా నిలిచారన్నారు. రామ మందిర నిర్మాణాన్ని చేపట్టిన గొప్ప వ్యక్తి మోది అన్నారు. రాముడే లేడని మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ కావాలో, రామునికి గుడి కట్టిన మోది కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. పాకిస్తాన్ జిందాబాద్ అన్న కాంగ్రెస్ నేతలపై వెంటనే అ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు కలిసి పాతబస్తీని అభివృద్ధి కాకుండా అడ్డుకుంటున్నాయని, పాతబస్తీ అభివృద్ధి కావాలంటే బిజెపిని గెలిపించాలన్నారు. దేశ వ్యాప్తంగా ఎక్కడ చూసినా ఫిర్ ఏక్ బార్ మోది సర్కార్ అనే నినాదం వినిపిస్తుందన్నారు. హైద్రాబాద్ పార్లమెంటు స్థానంలో ఈ సారి బిజెపి జండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు జంగం శ్వేత మధుకర్‌రెడ్డి, కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, బిజెపి అధికార ప్రతినిధి వీరేంద్రబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, లింగాల హరిగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే అహ్మద్ బలాల




విద్యార్థు లు ప్రదర్శించిన అంశాలను తిలకిస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

**మలక్‌పేట,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మూసారాంబాగ్‌లోని నిషాంగి గ్లోబల్ స్కూల్‌లో నేషనల్ సైన్స్‌డే పురస్కరించుకుని సివిరామన్‌ను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదపడతాయన్నారు. స్కూల్ ఛైర్మన్ ప్రవీణ్ నిషాంగి, ప్రిన్సిపల్ హనుమప్రసాద్‌లు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన 120 మంది విద్యార్థులు 30 అంశాలను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. కార్పొరేటర్ పాఠశాలలకు ధీటుగా తమ పాఠశాలలో అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని వివరించారు. పాఠశాల విద్యార్థులు తమ పాఠశాలలో ఉత్తమ విద్యను అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ విద్యా సంస్థల్లో సైన్స్ దినోత్సవం

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలంలోని జిల్లెలగూడ, బడంగ్‌పేట్, మీర్‌పేట్ ఆర్ఎన్‌రెడ్డినగర్‌లలో ఉన్న లార్డ్స్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రధానోపాధ్యాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వందలాది ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. విద్యార్థులు తమ మేధస్సుతో తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను లార్డ్స్ విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్ల శ్రీనివాస్‌రెడ్డిలు తిలకించి విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమాల్లో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్‌కుమార్, ప్రిన్సిపాల్స్ సరిత, రామిడి సంతోష్, ఇంఛార్జి రేఖ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతికపై ఆసక్తి పెంచుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్త థామస్, ఉమా తదితరులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** శాస్త్ర సాంకేతిక రంగాలపై విద్యార్థి దశ నుంచే ఆసక్తి పెంపొందించుకోవాలని సీనియర్ శాస్త్రవేత్త ఎస్పి థామస్ పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను, ప్రయోగాలను పరిశీలించి విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశం పోటీ పడుతుందని భవిష్యత్తు విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పాఠశాల సీఈఓ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న నైపుణ్యతను వెలికితీయడానికి ఇటువంటి ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జల విద్యుత్, జల రక్షణ, మెట్రో కారిడార్, ఆధునిక వ్యవసాయం, సేంద్రీయ ఎరువులతో పంటలు, సోలార్ విద్యుత్ నమూనాలతో కూడిన వినూత్న ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించడం పట్ల ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉమా, డీన్ శ్రీను, ప్రైమరీ ఇన్చార్జి జరీనా, ఏఓ శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రఘువంశీ, జితేందర్‌గౌడ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి



కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** కాలనీ సమస్యలను పరిష్కరించాలని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ రోనాల్డ్ రాస్‌కు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు, డివిజన్ శివారులో ఉన్న కాలనీలకు, కరెంటు స్తంభాలు, వీధి దీపాలు, సంక్షేమ సంఘాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదే విధంగా డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

## రూ.60లక్షలతో సిసి రోడ్డు పనులు : రజిత



సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ఉప్పల్ వెంకటేశ్వరకాలనీలో రూ.60 లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉప్పల్ పోచమ్మ దేవాలయం మార్గంలో సిసి రోడ్డు అధ్వాన్నంగా మారిందని, కొత్త రోడ్డు నిర్మాణం కోసం రూ.60లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరిగతిన పూర్తి చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీలో మౌళిక సదుపాయాల కల్పనకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ నిఖిల్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, పండు, జగన్, శ్రీధర్, విజయ్‌భాస్కర్, కుమార్, స్వామి, ప్రభాకర్‌రెడ్డి, పి.లక్ష్మణ్, రాఘవేందర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలి : కార్పొరేటర్ శ్రీవాణి



సైన్స్ పేయిర్ ప్రదర్శనలు తిలకిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతోపాటు, శాస్త్ర సాంకేతిక రంగాలపట్ల కూడా దృష్టి కేంద్రీకరించాలని రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రామంతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ పేయిర్ ప్రదర్శనను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులకు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు శాస్త్ర సాంకేతిక పరిశోధనలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ప్రభుత్వపాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లత, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభను నిరూపించుకోవడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదం చేస్తాయి: శ్రీనివాసరావు




సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన సిల్వర్ డ్రాప్స్ ఛైర్మన్ శ్రీనివాసరావు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదపడతాయని సిల్వర్ డ్రాప్ విద్యా సంస్థల ఛైర్మన్ జె.శ్రీనివాసరావు అన్నారు. జిల్లెలగూడలోని సిల్వర్ డ్రాప్స్ హై స్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మేధస్సుకు సైన్స్ ఎగ్జిబిషన్లు పదును పెడతాయని తెలిపారు. సైన్స్ ఎగ్జిబిషన్లు విద్యార్థులు ప్రదర్శించినన వర్కింగ్ మోడల్ అలారం, హైడ్రాలిక్ లిఫ్ట్, లంగ్స్ పంపింగ్, మానవ శరీర అవయవాలు-వాటి ప్రాముఖ్యత తదితర ఎగ్జిబిట్స్‌ను పరిశీలించిన ఆయన వాటిని తయారు చేసిన విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాష్టర్ శ్రీనివాసరావు, ఇంఛార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాఫా పబ్లిక్ స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్



ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, ఉపాధ్యాయులు

**తుర్కయాంజాల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** తుర్కయాంజాల్ మున్సిపాలిటీ ఉమర్‌ఖాన్‌గూడలోని రాఫా పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ బిజెపి ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన ఆహారాన్ని రుచి చూసారు అనంరతం విద్యార్థులను ఉద్దేశించి మారుతున్న కాలంలో ఆహార అలవాట్లు మార్చుకోకుండా సహజబద్ధంగా తయారయ్యే ఆహార పదార్థాలను కృత్రిమంగా ఎలాంటి రసాయనాలు లేకుండా తయారు చేసుకునే వంటకాల ద్వారానే ఆహారాన్ని సమకూర్చుకోవాలని దాని ద్వారానే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాణి, మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్, జ్యోతి, మందకిని, మాధవి, లలిత, సంధ్య, వీరవేణి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాటసింగారం రైతు సహకార సంఘం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం... కోర్టు స్టే తో తీర్పు నిలుపుదల

**అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** బాటసింగారం రైతు సేవ సహకార సంఘం అధ్యక్షుడు పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏర్పాటు చేశారు.పాలకవర్గం అధ్యక్షుడు లెక్కల విట్టల్ రెడ్డి అవినీతికి పాల్పడ్డాడు అంటూ ఇటీవల జిల్లా సహకార శాఖ అధికారికి అవిశ్వాస తీర్మానం అందజేశారు. దీంతో జిల్లా సహకార శాఖ అధికారులు ఈనెల 28వ తేదీన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసేందుకు సమయం కేటాయించారు. బుధవారం ఉదయం 11 గంటలకు బాటసింగారం రైతు సేవ సహకార సంఘం ఆవరణలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. 9 మంది పాలకవర్గ సబ్యులు చైర్మన్ వ్యతిరేకంగా సమావేశంలో పాల్గొన్నారు. అవిశ్వాస తీర్పుపై కోర్టులో స్టే ఉండడంతో అధికారులు తీర్పు వెల్లడించలేదు. చైర్మన్ లెక్కల విట్టల్‌రెడ్డిపై 9 మంది సబ్యులు వ్యతిరేకంగా ఓటు వేయడం జరిగిందని, కోర్ట్ స్టే కారణంగా అధికారులు తీర్పు వెల్లడించలేదని సమస్య త్వరలో పరిష్కరించి నూతన చైర్మన్ ఎన్నుకుంటామని పాలకవర్గ సబ్యులు తెలిపారు.

## ముత్యాలరావు హౌసింగ్ సొసైటీ సమస్యలను పరిష్కరిస్తా : మైనంపల్లి



అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి అభినందిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ముత్యాలరావు హౌసింగ్ సొసైటీ సమస్యలన్నింటిని అతి త్వరలో పరిష్కరిస్తామని అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని కాలనీ అభివృద్ధికి సహకరిస్తామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు బుధవారం ముత్యాలరావు కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికైన కమిటీ సభ్యులు మైనంపల్లి హనుమంతరావు కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన లక్ష్మీనారాయణరెడ్డి ఇతర కమిటీ సభ్యులందరినీ మైనంపల్లి సన్మానించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ కాలనీలు నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు నూతన కమిటీ ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలన కేటాయించాలన్నారు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వేలు, కొండలరావు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయాలి



ప్రదర్శనలను తిలకిస్తున్న ప్రిన్సిపల్ ప్రియాంకసింగ్ తదితరులు

**మలక్‌పేట,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని ప్రిన్సిపల్ ప్రియాంకసింగ్ పేర్కొన్నారు. మూసారాంబాగ్ శాలివాహననగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రియాంకసింగ్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు శాస్త్ర సాంకేతిక తదితర రంగాలపై అవగాహన కల్పిస్తున్నామని ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంతో విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రోడ్డు నిర్మించాలి : కార్పొరేటర్



అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ప్రేమమహేశ్వర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే నూతన రోడ్డు నిర్మించాలని డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమమహేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాయిబాబాగుడినుండి హుస్సేన్ మటన్ షాపు వరకు కొత్త రోడ్డు వేయాలని ఎల్బీనగర్ జోన్ ఇంజనీరింగ్‌విభాగం ఎస్ఇ అశోక్‌రెడ్డికి బుధవారం కార్పొరేటర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డిఅన్నారం డివిజన్ లలితానగర్ కాలనీలోని సాయిబాబా గుడి నుండి శ్రీకోదండరాంనగర్‌కాలనీ హుస్సేన్ మటన్‌షాపు వరకు ఉన్న రోడ్డు పూర్తిగా పాడైపోయిందన్నారు. పలుచోట్ల గుంతలు పడి ట్రాఫిక్ రద్దీతో ప్రయాణికులు, కాలనీ వాసులు ఈ ఈ మార్గం ద్వారా వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాణిజ్య, వ్యాపార కేంద్రాలతో నిండినందున ఈ లైన్‌లో సీసీ రోడ్డు వేయడం కష్టమని తెలియజేశారు. అత్యవసర ప్రాతిపదికనకొత్త రోడ్డు వేయమని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులు విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలి : కృష్ణకిషోర్‌బాబు



సైన్స్ ఫెయిర్ ప్రదర్శన తిలకిస్తున్న కృష్ణకిషోర్‌బాబు, అంకమ్మరావు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** విద్యార్థులు విజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకొని భావితరాలకు మార్గదర్శకులు కావాలని ఇస్రో సైంటిస్ట్ జె.కృష్ణకిషోర్‌బాబు సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సివి.రామన్ జయంతి సందర్భంగా కొత్తపేటలోని భాష్యం స్కూల్లో నిర్వహించిన సివి.రామన్ సైన్స్ ఎడ్యుకేషన్ ఎక్స్పో 2023-24 కార్యక్రమానికి కృష్ణకిషోర్‌బాబుతో పాటు భాష్యంస్కూల్ జడ్ఈవో అంకమ్మరావు ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎడ్యుకేషన్ ఎక్స్పోలో విద్యార్థులు సుమారు 250 నూతన ప్రదర్శనలను ఆవిష్కరించారని అంకమ్మరావు తెలిపారు. చదువుతోపాటు విద్యార్థులు అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవడంకోసమే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ సీఈఓ చైతన్య, ప్రిన్సిపాల్ అప్పారావు, లిటిల్ చాంప్స్ ప్రిన్సిపల్ అనుపమ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలు ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయి: గుమ్మకొండ విఠల్‌రెడ్డి



ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న నాగార్జున ఛైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని నాగార్జున విద్యా సంస్థల ఛైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి అన్నారు. మీర్‌పేట్ నాగార్జున మాంటిస్సోరి, ఐఐటి ఒలంపియాడ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా హాజరైన విఠల్‌రెడ్డి ప్రారంభించి విద్యార్థులు ప్రదర్శించిన పలు ఎగ్జిబిట్స్‌ను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్లు విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న మేధస్సును వెలికి తీస్తాయని అన్నారు. ముఖ్యంగా వినూత్నంగా ఆలోచించేశక్తిని ఈ ఎగ్జిబిషన్లు కలుగజేస్తాయన్నారు. తమ విద్యా సంస్థలో సైన్స్ ల్యాబ్‌లు, లాంగ్వేజి లాబ్‌లు, ఆడియా విజువల్ క్లాస్ రూమ్స్, మినీ థియేటర్లను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.మహేశ్, ఇంఛార్జిలు దుర్గ, సంధ్య, ప్రశాంతి, రాధిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ. 76 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పోరేటర్ పన్నాల

**నాచారం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మల్లాపూర్ డివిజన్‌లో రూ. 76 లక్షల వ్యయంలో వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. నెహ్రూనగర్ కాలనీలో బ్లాక్ 1,2,3లో రూ. 12లక్షల వ్యయంలో సీసీ రోడ్డు, అశోక్ నగర్ కాలనీలో రూ.9.8లక్షల వ్యయంతో డ్రైనేజీ పైపులైన్ పనులకు, గోకుల్‌నగర్ కాలనీలో రూ.46.50 లక్షల వ్యయంతో కమ్యూటీ హాల్లో పెండింగ్ పనులకు వారు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధికారులు, కాంట్రాక్టర్లు వివిద అభివృద్ధి పనులల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్, కాప్రా సర్కిల్ ఇంజనీరింగ్ డీఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్‌పెక్టర్ బిక్షపతి, రామారావు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ ప్రభుత్వ కాలేజీలో సైన్స్ దినోత్సవం

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** సివి రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా విచ్చేసిన డిఆర్‌డిఓ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లాబోరేటరీ డిప్యూటీ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ కూచిపూడి విద్యార్థులకు సైన్స్ విషయాల్లో అవగాహన కల్పించి దిశానిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక, వైస్ ప్రిన్సిపాల్ బి.అనిల్ కుమార్, సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ అగ్రహారం చందోజీ రావు, లెక్చరర్లు డాక్టర్ కిరణ్మయి, రాంగోపాల్‌రెడ్డి, తనూజ, రాజేశ్వరి, శ్రీనివాస్, సురేష్, వెంకన్న, సురేందర్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగార్జున పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన



విద్యార్థు వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకిస్తున్న ఛైర్మన్ విఠల్‌రెడ్డి తదితరులు

**వనస్థలిపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** వనస్థలిపురం డివిజన్ పరిధి శ్రీనివాసపురం కాలనీలోని నాగార్జున మాంటెస్సోరి, ఐఐటీ ఒలింపియాడ్ స్కూల్‌లో బుధవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన చంద్రయాన్ నమూనా, కేబుల్ బ్రిడ్జి నమూనా, వ్యవసాయంలో ఆధునిక విధానాలు, భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే కళాప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నాగార్జున విద్యా సంస్థల ఛైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు వినూత్నంగా ఆలోచించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయన్నారు. సైన్స్‌తో పాటు అన్ని సబ్జెక్టులలో విద్యార్థులకు అవగాహన పెంపొందించడానికి సైన్స్ ల్యాబ్‌లతోపాటు లాంగ్వేజ్ ల్యాబ్, ఆడియో విజువల్ క్లాస్ రూమ్స్, మినీ థియేటర్స్ ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ఎస్.రాజశేఖర్, సీఏఓ ఏ.శేషారావు, వైస్ ప్రిన్సిపల్ ఏ.లక్ష్మి, ఇనాచర్జులు, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి శివనగర్ అధ్యక్షుడి శ్రీనివాస్



కాలనీ అసోసియేషన్ ఎన్నికైన దృశ్యం.

**కుషాయిగూడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** కాలనీని అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కృషి చేస్తానని శ్రీ సాయి శివానగర్ కాలనీ అధ్యక్షులు వుష్కామల శ్రీనివాస్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా డివిజన్ శ్రీ సాయిశివనగర్‌కాలనీ అధ్యక్షులుగా ఉష్కామల శ్రీనివాస్ ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే క్రమంలో అహర్నిశలు కృషి ముఖ్యంగా ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతో కాలనీ ప్రగతికి తోడ్పడతానన్నారు. ప్రధాన కార్యదర్శిగా టి.ఎస్.పవన్‌కుమార్, కోశాధికారిగా ఏ.అశోక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉష్కామల శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో కాలనీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రతినిధుల. అధికారుల సహకారంతో కాలనీ అభివృద్ధి దేయంగా ముందుకు పోతామని అన్నారు.

## కుల సర్వేతో బడుగుల జీవితాలలో వెలుగులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే సామాజిక, ఆర్థిక, కుల సర్వేతో బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నిండుతాయని రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు పేర్కొన్నారు. కొత్తపేటలోని బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో బుధవారం తెలంగాణ మేరు సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తుల రాకతో టైలర్లకు కష్టాలు మొదలయ్యాయని, దర్జాలేని దర్జీల బతుకులు మారాల్సిన అవసరం ఉందన్నారు. పేద వర్గాల సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపించే దిశగా ప్రభుత్వం కుల గణనతో ముందుకు రావడం గొప్ప నిర్ణయమన్నారు. దర్జీ కులస్తుల సమస్యల పరిష్కారం దిశగా తమ వంతు సహకారం అందిస్తానని అన్నారు. రాజ్యసభ సబ్యులు అనిల్‌కుమార్ మాట్లాడుతూ దర్జీల జీవితశైలిలో మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీ కులాలకు సంబంధించి ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కార్యక్రమంలో మేరు సంఘం నాయకులు తాళ్ళ వెంకట్రావు, కొవ్వూరు భాస్కరరావు, పొడిశెట్టి నరసింగరావు, అడపా వెంకటేశ్వరరావు, దీకొండ నరసింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్, బాబాచంద్రపాల్, సంగేవార్, రావి పాపన్న, కీర్తిశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## దీపాదాస్ మున్షీ దిష్టిబొమ్మ దహనం

**ఉప్పల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతి అక్రమాలను బయటకు తీసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌పై కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదీస్ మున్షీ చేసిన ఆరోపణలకు నిరసనగా బుధవారం చిలుకానగర్‌లో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ బిజెపి అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, అధికారంలో ఉన్నపుడు దేనిని వదలకుండా అన్ని రంగాల్లో అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. అవినీతిని ప్రశ్నించిన బిజెపి నేతలపై ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వీరారెడ్డి, ఎల్లగోని ప్రకాష్‌గౌడ్, పి.రాంరెడ్డి, సింగారం కార్తీక్, తెలంగాణ సంపత్, గోరిగె వెంకటేష్, శ్రీనివాసాచారి, సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణగౌడ్, సుమన్‌నాయక్, నాంపల్లి అశోక్, శివకుమార్, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.